తెలుగు దినపత్రిక

# సిద్దిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

● ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి ●

ఫోన్: 9866338848

www.siddipetpower.com

సోమవారం | 24-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 37 | వెల : 06 రూ

# కేసిఆర్ నగర్ లో ఉచిత వైద్య శిబిరం

సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట పట్టణం కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. శ్రీ మంజునాథ గ్యాస్ట్రోలివర్ మెటర్నిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సాయి శ్రీ రాచకొండ మరియురిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్స్, డాక్టర్ రవితేజ గౌడ్ ,డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ గార్లు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 300 మంది పిల్లలకు మహిళలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. వచ్చిన పేషెంట్లకు తగు సూచనలు తగు జాగ్రత్తలు







వైద్యులు చక్కగా వివరించారు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇట్టి వైద్య శిబిరం నిర్వహించినందుకు కాలనీవాసులు చాలా సంతోషాన్ని తెలియజేశారు డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కెసిఆర్ నగర్ కాలనీలో ఉన్న పేదలకు వైద్య సేవలు ఉచిత మందులు నిర్వహించడానికి శ్రీరామ కమిటీ వారు చాలా ప్రోత్సహించారు శ్రీ రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రోగ్రాం లో పేదలకు ఉచిత మందులు మరియు ఉచిత వైద్యం చేపించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిథులుగా పాల సాయిరాం. రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ నాయనీ చంద్రం. శివశక్తి కమిటీ అధ్యక్షులు గుడికందుల ఎల్లమ్మ . శ్రీరామ కమిటీ అధ్యక్షులు దరిపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేస్తా

సిద్ధిపేట పవర్ దినపత్రిక: తెలంగాణ ఉద్యమం నుండి వచ్చిన వ్యక్తి, ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వై అశోక్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. జన సమితి పార్టీ కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా అశోక్ కుమార్ ను నిలబెట్టినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్సీ కోదండ రామ్ మీడియా సమావేశం నిర్వహించారు. నిబద్ధతతో ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ అన్నారు. అన్ని జిల్లాలో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. నాకు చాలా ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయని వై అశోక్ కుమార్ అన్నారు. డబ్బుల రాజకీయాలకు భిన్నంగా నాకు సపోర్ట్ చేస్తున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ ల గొంతుకగా పనిచేస్తా అని, 317జీఓ పై పోరాటం



చేసి న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు. రెసిడెన్సీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక పని భారం పడుతుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆభ్యర్థి వై.అశోక్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్, నాయకులు రామచంద్రం, రాములు, కొండల్ రెడ్డి ,పి.ఎల్లయ్య, డీబీఎఫ్ నేత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో పోలీసుల బందోబస్తు

సిద్ధిపేట పవర్ దినపత్రిక: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ ఆదివారం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు చేర్యాల సీఐ శ్రీను పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. తప్పిపోయిన బాలుడు అప్పగింత. ఆదివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ కు చెందిన బోయిని కార్తీక్ 9 సంవత్సరాల అబ్బాయి తప్పిపోగా పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం ద్వారా అనౌన్స్




చేసి అబ్బాయి తల్లిదండ్రులు రాగానే అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ఆరవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం 175 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, మరియు సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులైన ప్రసన్న హరికృష్ణ, మల్కా కొమురయ్య లకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు

- జనాభాలో 9% మాత్రమే ఉన్న రెడ్డిలకు 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మినార్టీలకు మధ్య జరుగుతున్న ఎన్నిక
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ కాబట్టి బీసీ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నవీన్ గౌడ్ తో కలిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 22 జిల్లాల్లో జరిగే తీ ఎన్నికలు ప్రారంభ రోజుల్లో తెలంగాణ భవిష్యత్తును మార్చబోతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థులైన ప్రసన్న హరికృష్ణ, మల్కా కొమురయ్య లకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. జనాభాలో 9% మాత్రమే ఉన్న రెడ్డిలకు 90 శాతం ఉన్న బీసీ



ఎస్సీ ఎస్టీ మినార్టీలకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీసీలను గెలిపించాలని కోరారు. అధికారం కోల్పోయిన తర్వాత బీసీ నినాదం ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీలకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇకనుండి బీసీల శాఖ మొదలైందని రానున్న అన్ని ఎన్నికల్లో బీసీలదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు భార్గవ్, శ్రీనివాస్, ప్రవీణ్, సంజయ్ పలువురు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

సిద్ధిపేట పవర్ దినపత్రిక: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని ఆదివారం తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు.



## సిద్దిపేట వివాహంలో...
# విదేశీయుల సందడి

**- ఫిన్లాండ్ నుండి వివాహానికి హాజరైన యువజంట**

**- జపాన్ నుండి వివాహ మహోత్సవానికి హాజరైన తోషిబా కంపెనీ ప్రతినిధులు**

సిద్దిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట పట్టణంలో ఆదివారం జరిగిన ఓ వివాహ మహోత్సవంలో విదేశీయులు సందడి చేశారు. సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కొత్త రాజశ్రీ శ్రీనివాస్ దంపతుల కుమార్తె రోహిణి వివాహం హుజురాబాద్ పట్టణానికి చెందిన పోతిరెడ్డి శ్రీనివాస్ జానకి దంపతుల కుమారుడు రాహుల్ తో జరిగింది. పెళ్లి కుమారుడు రాహుల్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. పెళ్లి కుమారుని తండ్రి పోతిరెడ్డి శ్రీనివాస్ హైదరాబాదు పటాన్చెరు లోని ప్రముఖ సంస్థ విజయ్ ఎలక్ట్రికల్స్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్నారు.





విజయ్ ఎలక్ట్రికల్స్ జపాన్ లోని ప్రసిద్ధ తోషిబా కంపెనీకి అనుబంధంగా ఉంది. దీంతో శ్రీనివాస్ ఆహ్వానం మేరకు తోషిబా కంపెని ప్రతినిధులు జపాన్ నుండి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే యూరప్ లోని ఫిన్లాండ్ కు చెందిన యువ జంట కూడా వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. మన సంప్రదాయ దుస్తులు ధరించి.. వివాహ మహోత్సవంలో దాండియా ఆటపాటలతో సందడి చేశారు. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు వివాహ పద్ధతి తమకెంతో నచ్చాయని, ఆకట్టుకున్నాయని వారన్నారు. ఇక్కడి వివాహ పద్ధతి తమను మంత్రముగ్ధులను చేసాయని అన్నారు. తమ యొక్క అనుభూతులను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. ఈ వివాహం సిద్దిపేటలోని వి ఎస్ ఎస్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున ప్రముఖులు ఈ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. డాక్టర్ రమాదేవి రామచంద్ర రావు దంపతులు, రాజనర్సు, సిరిమల్ల, నాగరాజు, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పురమ శ్రీకాంత్, డాక్టర్ ఆది శ్రీదేవి, సబ్ రిజిస్ట్రార్ దేవరం భాస్కర్, సిద్దిపేట మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మాడుగుల రామ్ దామోదర్, తహసిల్దార్ పోతిరెడ్డి రవీందర్, ముజామిల్ అహ్మద్ శంశి, యమ్సాని శ్రీనివాస్, హుజురాబాద్ కు చెందిన 1985 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.


## బ్రహ్మ కుమారీస్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవాలు

సిద్దిపేట పవర్ దినపత్రిక: శివరాత్రి పర్వదిన సందర్భంగా సిద్దిపేటలోని బ్రహ్మ కుమారీస్ శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శన 23వ తేదీ ఆదివారం నుండి 26వ తేదీ బుధవారం వరకు నిర్వహించనున్నారు. దానిలో భాగంగానే ఈ ఆదివారం రోజు ద్వాదశ జ్యోతిర్లింగాల పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ డాక్టర్ రాజేందర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బేద భావాలు లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండాలని, ఆధ్యాత్మిక విలువలతో జీవించాలని అలా ఉంటేనే సంతోషంగా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అనంతరం సిద్దిపేట శాఖ నిర్వాహకులు బికె భవాని గారు మాట్లాడుతూ ప్రస్తుత ఈ కలియుగ దుఃఖపూరిత ప్రపంచాన్ని తిరిగి సుఖమయ ప్రపంచంగా మార్చుకోవడానికి నిరంతరంగా శివపరమాత్ముని ధ్యానంలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు, బ్రహ్మ కుమారీస్ సభ్యులు గట్టు స్వప్న, శ్రీనివాస్, నర్సింగ్, కవిత, శ్రావణి, భాగ్య, గిరిజ తదితరులు పాల్గొన్నారు.




## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

సిద్దిపేట పవర్ దినపత్రిక: వేములవాడ అర్బన్ మండలం కుదుముంజ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వెలిచాలా రాజేందర్ రావు, కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్..?

హైదరాబాద్: మందు బాబులకు బ్యాడ్ న్యూస్. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా బంద్ కానున్నాయి.







## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి**

**- నర్మెట ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న డీఈవో**

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

సిద్దిపేట పవర్ దినపత్రిక: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, శనివారం రాత్రి నర్మెట్ట ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన 70 వార్షికోత్సవానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య చదివిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని చెప్పారు. దీనివల్ల ఇక్కడ చదివిన విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని కల్గి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో బట్టి పట్టే విధానం ఉండదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై మార్కుల కోసం ఒత్తిడి ఉండబోదని చెప్పారు. ఇక్కడ చదివే విద్యార్థులు బేసిక్ కాన్సెప్ట్ లపై అవగాహన కల్గి ఉండి, వివిధ కోణాల్లో వాటిని నిజ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని కల్గి ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల హంగు ఆర్భాటాలను చూసి వాటిపై మొగ్గు వైపు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో పదవ తరగతి ఫలితాలు చూస్తే నర్మెట్ట ఉన్నత పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటి ఎక్కువ సీట్లు సాధించారని అన్నారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కంటే బాగా నడిపించ వచ్చునని అన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవం జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో ముందుండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దాతల సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు కనీస సామర్థ్యాలు సాధించేలా ప్రత్యేక




కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం పాఠశాలలో అన్ని తరగతులకు అదనంగా గంటసేపు విద్య బోధనను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో గ్రామస్తులు, దాతలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో అవసరమైన సదుపాయాలను సమకూర్చుతున్నట్లు తన నివేదికలో వెల్లడించారు. చిన్న కోడూరు మండల విద్యాశాఖ అధికారి యాదవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ప్రత్యేక తరగతులను నిర్వహించడం అభినందనీయమన్నారు. నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అవగాహన అలవరుచుని సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తారని చెప్పారు. పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంకాల జ్యోతి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు ఎ.సత్యనారాయణ జి.గణపతి వి.ప్రభాకర్ రెడ్డి అనుమాండ్ల జనార్ధన్ రెడ్డి అశోక్ కుమార్ ఎన్. మన్మోహన్ రెడ్డి ఎన్. కనకయ్య ఎండి.గపూర్ జి.అశోక్ సిహెచ్.సత్యనారాయణ త్రివిక్రమశర్మ మంగమ్మ భాగ్యలక్ష్మి ఎండి.పర్వేజ్ సిఅర్పీలు రేణుక దాసరి పెంటయ్య మోహన్ బాబు జూనియర్ సహాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.